ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

# సూర్య


www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్





సోమవారం 22 జులై 2024 , పేజీలు 05

# ఆదివాసుల అరిగోసా

- వర్షాకాలం వచ్చిందంటే కాలినడకే శరణ్యం
- రద్దయిన బస్ సర్వీసులు
- ప్రభుత్వాలు మారిన ఫలించని గిరిజనుల ప్రయత్నాలు

2 లో

## వాహనాల తనికిలో గంజాయి పట్టుకున్న జైనూర్ ఎస్ ఐ


**జైనూర్ జులై21 సూర్య మేజర్ న్యూస్**



నమ్మకమైన సమాచారం మేరకు జైనూర్ మండల కేంద్రంలో జైనూర్ ఎస్ ఐ సందీప్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది కాలేజీ గూడా దగ్గర వాహనాలు తనిఖీ నిర్వహించగా జైనూర్ నుండి ఆసిఫాబాద్ కు వెళ్ళుతున్న ఒక ఇండికా కార్ ను ఆపి తనికి చేయగా అందులో 1.5 కెజి ల గంజాయి దొరికినది తరువాత కార్ డ్రైవర్ అయిన కేరమేరి మండలానికి చెందిన మొహమ్మద్ గులాబ్ అనే వ్యక్తి విచారించగా అతను ఈ గంజాయిని జైనూర్‌లో అబ్బాస్ అను వ్యక్తి వద్ద నుండి కొనుగోలు చేసి కెరమెరి లో అమ్ముటకు వెళ్లుతున్న అని చెప్పటం జరిగింది.తరువాత ఇండికా కారును1.5 కేజీ గంజాయి దాని విలువ రూ 37,000/-వేల రూపాయల గంజాయినీ స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తి పై ఆన్డి పి స్ చట్టం క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జైనూర్ ఎస్సై తెలిపారు.

## ఘాట్ రోడ్ వద్ద లోయలో పడిన కారు





**-పలువురికి సల్పగాయలు.**
**- కారులోని ముగ్గురిని రక్షించిన పోలీసులు.**
**- తృటిలో తప్పిన ప్రమాదం**
**- క్షతగాత్రులను చికిత్సకోసం నిర్మల్ ఆసుపత్రికి తరలించిన పోలీసులు.**
**- సీఐ, ఎస్సై లను జిల్లా ఎస్పీ. అభినందించిన మంత్రి సీతక్క**

**సారంగాపూర్ జూలై 21,సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలంలోని ఆదిలాబాద్ నిర్మల్ పాత రహదారి



నెంబర్ 7 మహబూబ్ ఘాట్ పై ఆదివారం ఉదయం హైదారాబాద్ నుండి అదిలాబాద్ వెళుతున్న కారు అదుపుతప్పి లోయలో పడిపోయింది. 100 డైల్ ద్వారా నిర్మల్ కంట్రోల్ రూమ్ కి సమాచారం రావడంతో, అప్రమత్తం అయిన నిర్మల్ డిసిఅర్బి ఇన్స్పెక్టర్ గోపినాథ్,సారంగాపూర్ సాబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ఇద్దరు సంఘటన స్టలనికి వెల్లి లోయలో పడిన కారు లో ఉన్నటువంటి ముగ్గురిని కాపాడరు హైదరాబాద్ సరూర్ నగర్ కి చెందిన వారిగా గుర్తించి క్షతగాత్రులను నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్బంగా ఇన్స్పెక్టర్స్ గోపీనాథ్, శ్రీకాంత్ పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారు

### నిర్మల్ పోలీసులను అభినందించిన మంత్రి సీతక్క....




నిర్మల్ మహబూబ్ ఘాట్లో జరిగిన కారు ప్రమాద ఘటనను జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి సీతక్క ఆరా తీశారు. ప్రమాదానికి కారణమైన కారు నుంచి ముగ్గురిని పోలీసులు సురక్షితంగా రక్షించడంతో వారిని ఆమె అభినందించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని జిల్లా ఎస్పీ జానకీ షర్మిలను అడిగి తెలుసుకున్నారు.

## చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలి

**- రిమ్స్ డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే**

**కడెం,జూలై 21, సూర్య మేజర్ న్యూస్ :**




మండలంలోని మసాయిపేట్ గ్రామానికి చెందిన ఓ చిన్నారి ప్రమాదవశాత్తు కాగే నూనెలో పడి తీవ్ర గాయమైన విషయన్ని సూర్య దిన పత్రికలో ప్రచురితం అయిన విషయాన్ని తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం ఆ చిన్నారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిపై అరా తీశారు. ఈ సందర్బంగా రిమ్స్ డైరెక్టర్‌తో మాట్లాడి చిన్నారికి మెరుగైన చికిత్సలు అందించి, ప్లాస్టిక్ సర్జరీ చేయాలని సూచించారు. తనవంతుగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# ఆదివాసుల అరిగోసా

**తిర్యాణ,జులై21,సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని ఆదివాసీ గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఆదివాసి గూడాల ప్రజలు అరిగోసలు పడుతున్నారు. మండలంలో 29 గ్రామపంచాయతీలగాను, 138 అనుబంధ గ్రామాలు ఉండగా సగానికి పైగా గ్రామాలకు మెరుగైన రోడ్డు సౌకర్యం లేదు. ప్రభుత్వాలు మారుతున్నా తమ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

### అధ్వాన రోడ్డుతో అవస్థలు..

మండలంలో గుట్టపై ఉన్న గ్రామాలు మంగి, ము ల్కల మంద, కౌటగాం, కైరిగూడ, టోక్కిగూడ, తాటిగూడ, ఎర్రబండ, కొలంగూడ, పటేల్గూడ తదితర గ్రామాలకు మండల కేంద్రం నుంచి వెళ్లే ఏకైక రహదారి అధ్వానంగా మారడంతో అవస్థలు తప్పడం లేదు. దట్టమైన అటవీప్రాంతంలో దాదాపు ఆరు కిలో మీటర్ల మేర ఉన్న రహదారిపై ఎక్కువగా పెద్ద బండరాళ్లు ఉండటం, వర్షాకాలం లో కురిసిన వర్షాలకు గుట్టపై నుంచి నీళ్లు కిందకి ప్రవహించి రోడ్డు పూర్తిగా కోతకు గురవుతుండటం తో రహదారి కష్టాలు తప్పడం లేదు. గతంలో పలుమార్లు గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టినా వర్షా కాలం ప్రారంభంలో కురిసే వర్షాలకు కోతకు గురై రాకపోకలకు అడ్డంకిగా మారుతోంది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్డు మళ్లీ కోతకు గురవడంతో ద్విచక్ర వాహనాలు తప్ప మిగతా ఏ వాహనాలు కూడా వెళ్లేందుకు వీలు లేకుండా మారింది. సుమారు వారం రోజుల క్రితం మండల కేంద్రం నుంచి మంగి గ్రామానికి పంట ఎరువులను తీసుకె ళ్తున్న ట్రాక్టర్ దిగబడడంతో మధ్యలోనే డంప్ చేసి ఎడ్లబండ్లపై తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### అత్యవసరమైతే అంతే సంగతి..

గుట్టపై నుంచి కింది ప్రాంతానికి వచ్చే రోడ్డు సరిగా లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో గుట్టపైకి అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితి ఉంటుంది. దీంతో అక్కడి ప్రజలు ద్విచక్ర వాహనం లేదా ఎండ్ల బండి సహాయంతో రోగులను తరలిస్తున్నారు. రోడ్డు కోతకు గురవడంతో గత నెల 25 నుంచి ఆర్టీసీ సంస్థ ఆసిఫాబాద్ నుంచి మంగి గ్రామం వరకు నడి పించే బస్సు సర్వీసును సైతం నిలిపివేసింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి, బీటి రోడ్డు వేసి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### అసెంబ్లీ సమావేశాల్లో

## బి.సి.సమస్యలు ప్రస్తావించాలి

**జన్నారం, జూలై 21 ,సూర్య మేజర్ న్యూస్ :**

ఈనెల 23 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బీసీ సమస్యలను ప్రస్తావించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు కోడూరి చంద్రయ్య కోరారు. ఆదివారం స్థానిక బీసీ నాయకులతో కలిసి కోడూరి చంద్రయ్య విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల్లో గెలిచిన 21 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు మంత్రులు బీసీ ఎమ్మెల్సీలు రాష్ట్రంలోని బీసీ సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కరించడానికి గళం విప్పాలని అన్నారు. బీసీ కులాల సంక్షేమానికై బడ్జెట్లో సింహభాగం నిధులు కేటాయించాలని అలాగే కుల జనగణన వెంటనే చేపట్టాలని స్థానిక సంస్థల ఎన్నికలు రిజర్వేషన్ల విధానం ఏర్పడిన తర్వాతనే నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో దండవేణి శ్రీధర్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, పూర్ణాల మల్లేష్, ఆడెపు లక్ష్మీనారాయణ, ముక్కెర మల్లేష్, ఐలవేణి రవి తదితరులు ఉన్నారు.



### భారీ వర్షాల నేపథ్యంలో బజార్‌హథ్నూర్ మండల ప్రజలకు పోలీస్ వారి సూచనలు

**బజార్హత్నూర్, జూలై 20 సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండల ప్రజలకు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు సూచనలు వాగులు,వంకలు, నదుల వద్ద వరద ప్రభావం అధికంగా ఉంటుంది కావున వాగులు పొర్లుతున్న సమయంలో వాహనాలు వాగులో నుండి తీయడానికి ప్రయత్నించ కండి, ప్రజలు కూడా చిన్న చిన్న కాలువలు వాగులు పారుతున్న సమయంలో ఎవరు వెళ్ళవద్దు.రైతులు పొలాల్లో విద్యుత్ మోటర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి. వర్షాలు పడేటప్పుడు స్తంభాలకు గానీ వైర్లకు గానీ చేతులతో తాకవద్దు.జలాశయాలు, చెరువులు, వాగులు, ప్రాజెక్టుల వద్దకు మత్స్యకారులు,ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్ళకూడదు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు చెరువులు వద్దకు వెళ్ళరాదు.వర్షంలో వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణా నష్టం జరిగే ప్రమాదం ఉంది కావున జాగ్రత్తగా నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి ముఖ్యంగా బజార్హత్నూర్ పరిధిలోని చిన్న చిన్న గ్రామాలకు వెళ్లి ప్రజలు చిన్నచిన్న బ్రిడ్జిల వద్ద కల్వర్టు వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలు గాని ప్రజలు గాని దాటడానికి సాహసం చేయరాదు పరిమిత వేగంతో నడపాలి.

భారీ వర్షాల కారణంగా అత్యవసరమైతెనే ఇంటి నుంచి బయటికి వెళ్ళాలి.పిల్లలు,యువకులు వాగుల దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి, ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలి.భారీ వర్షాల ఉన్నదందున శితిలావస్థలో మరియు రిపేర్లు ఉన్న ఇండ్లలో ఎవరు కూడా ఉండవద్దు.భారీ వర్షాలు ఉన్నందున కనకాయ జలపాతానికి సందర్శించే పర్యాటకులు తగిన జాగ్రతలు తీసుకోవాలి, ఫోటోలు,సెల్ఫీలు తీసుకోవడానికి జలపాతం వద్దకు వెళ్ళకూడదు.విపత్కర సమయంలో సహాయం కోసం డయల్ 100 కి లేదా బోథ్ సిఐ ఫోన్ నంబర్- 87126 59917 మరియు బజార్‌హథ్నూర్ ఎస్సై ఫోన్ నంబర్ 87126 59934 లకు సమాచారం అందిస్తే తక్షణ సహాయ చర్యలు చేపడతామని అన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డి

## చిత్రపటానికి పాలాభిషేకం

### ....ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్య మంత్రి
### ...బీఆర్ ఎస్ నేత డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ ఆరోపణలు చేయడం విడ్డూరం
### ...కాంగ్రెస్ పార్టీ తాలుకా ఇంఛార్జి రావి శ్రీనివాస్

**కాగజ్ నగర్, జూలై 21, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా రావి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలో భాగంగా దాదాపు 12 లక్షల రైతులకు కోట్ల రూపాయలు రుణమాఫీ చేసినట్లు వివరించారు. అదే విధంగా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చుడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు, బిజెపి నాయకులు రామాయణం గురించి తెలుసుకోవాలని,రాముడు ఎక్కడ ఉంటే లక్ష్మణుడు తన వెంటే ఉంటాడనే విషయం తెలియదా అని ప్రశ్నించారు.ఈ ప్రాంత ప్రజలు అధికారాన్ని ఇస్తే ఏం చేస్తున్నారో అర్థం కానీ పరిస్థితి నెలకొందని అసహనం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన పనిని తు.ఛ తప్పకుండా ముఖ్య మంత్రి సోదరుడు కొండలరెడ్డి చేస్తున్నారంటూ ఆ విషయం తెలుసుకున్న తర్వాత విమర్శించాలని, అడ్డగోలుగా పనికిరాని విమర్శలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు సహించబోరని స్పష్టం చేశారు.బీఆర్ ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని, దాదాపు 1000 మంది యువతకు ఉపాధి అవకాశాన్ని కల్పించే దిశగా ఓ కంపెనీ తీసుకువచ్చిన మమ్ముల్ని విమర్శించడం సరికాదని, విమర్శించేటప్పుడు సరైన ఆధారాలతో విమర్శించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.దేవయ్య కిసాన్ జిల్లా అధ్యక్షులు కస్తూరి సత్యనారాయణ, మాజీ ఎంపీపీలు, ఎంపిటీసీలు, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

### తాత్కాలిక రోడ్డును పునరుద్ధరించి

## రాకపోకలను ప్రారంభించాలి

### - ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ - రెంకోన వాగు అప్రోచ్ రోడ్డు పరిశీలన - ఖానాపూర్ మండలంలో పర్యటన



**ఖానాపూం,జులై21, సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మండలం దిలావర్ పూర్ నుంచి దాదాపు 24 గ్రామాలకు వెళ్ళే రహదారి మరియు తర్లపాడ్ మంచిర్యాల రోడ్డు వద్ద రెంకొన వాగు బ్రిడ్జి పనులు జరుగుతున్న నేపథ్యంలో రాకపోకలకు ప్రక్కన వేసిన అప్రోచ్ రోడ్డు రెండు రోజులుగా భారీగా కురిసిన భారీ వర్షాలకు తెగిపోవడంతో, పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అప్రోచ్ రోడ్డు తాత్కాలిక మరమ్మతులను వెంటనే చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అధికారులను మరియు సంబంధించిన కాంట్రాక్టర్ ను కోరారు. వెంటనే ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే అధిక వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండలని పేర్కొన్నారు.

### సాయి బాబా ఆలయంలో పూజలు



గురు పౌర్ణమి సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని సాయిబాబా ఆలయాన్ని భూక్యా జాన్సన్ నాయక్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి సాయిబాబా పల్లకి సేవలో పాల్గొన్నారు .అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వేద పండితుల ఆధ్వర్యంలో భూక్యా జాన్సన్ నాయక్ ను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ సత్యం, ధర్మం, దయ, ధ్యానం ద్వారా సమున్నత జీవన గమ్యాన్ని ఏర్పరచుకోవాలని, గురువుల పట్ల అత్యంత గౌరవం తో మెలగాలని, ప్రజలంతా మహోన్నత ఆశయాలతో ముందుకు సాగాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

### రాజుర గ్రామంలో పరామర్శ

ఖానాపూర్ మండలంలోని రాజురా గ్రామానికి చెందిన మాలవత్ మదన్ లాల్ కుమారుడు మాలవత్ మహేశ్వర్ శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడన్న విషయం తెలువగానే, వెంటనే ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ భూక్య జాన్సన్ నాయక్ రాజురా గ్రామానికి వెళ్లి మహేశ్వర్ భౌతికాయాన్ని సందర్శించి, భౌతికాయానికి నివాళి అర్పించారు.కన్నీరుమున్నీరుగా ఉన్న కుటుంబానికి అధైర్యపడవద్దు అండగా ఉంటామని, కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వేరు వేరుగా జరిగిన కార్యక్రమాల్లో జాన్సన్ వెంట గౌరీకర్ రాజు, శ్రవణ్, తోట సుమిత్, కలిల్, కొక్కుల, రాజ గంగన్న, మహిపాల్, ప్రదీప్, సుమన్, ఏనుగుల రాజేశ్వర్, ఇతర బిఆర్ఎస్ నాయకులు, జాన్సన్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## వెల్నెస్ సెంటర్ క్యాంప్‌కి అనూహ్య స్పందన



**బోథ్, జులై 21,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ పట్టణ కేంద్రం లో మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ తరుపున ఎస్.ఆర్ న్యూట్రిసియన్ సహకారంతో వాసవి పాఠశాలలో నిర్వహించిన క్యాంప్ కి అనూహ్య స్పందన వచ్చింది వచ్చిన వారికి వెల్నెస్ కోచ్‌లు శ్రీనివాస్ రెడ్డి,సంజన రెడ్డి పరీక్షలు చేశారు. వారికి ఉచితంగా హెల్త్ చెక్ అప్ చేశారు.అనంతరం ఫిట్నెస్ ట్రైనర్, వెల్నెస్ శిక్షకురాలు సూర్యవంశి రమాదేవి మాట్లాడుతూ మనిషి జీవితంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలి అని, లైఫ్ స్టైల్ ఎలా మారాలి అని తెలిపారు. అంతేకాకుండా మనం తీసుకొనే బయట ఆహార పదార్థం ద్వారా మనిషి లావు అవ్వడం జరుగుతుంది అని,లావు పెరగడం వలన కూడా మిగతా అవయవాల పైన భారం పడి నొప్పులు మొదలు అవుతాయి అని తెలిపారు.బోథ్‌లో మంచి స్పందన వచ్చిందని స్కూల్‌కి వచ్చినందుకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంగయ్యకి,సహకరించిన మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీకి ధన్యవాదాలు తెలిపారు.త్వరలో బోథ్ మండల వ్యాప్తంగా మెగా వెల్నెస్ క్యాంప్ నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్,వాసవి విద్యనికేతన్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు దాసరి గంగయ్య,రంజిత్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### కడెం ప్రాజెక్టు ద్వారా
## చివరి ఆయకట్టు వరకు సాగు నిరందిస్తాం
**- ఖానాపూర్ ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు - కడెం ప్రాజెక్ట్ నీటి విడుదల**

కడెం,జూలై 21, సూర్య మేజర్ న్యూస్ :

రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం కడెం ప్రాజెక్ట్ నీటిని,అధికారులు,స్థానిక నాయకులతో కలసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం కడెం ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం 9 కోట్ల పైగా నిధులను మంజూరు చేసి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా కడెం ప్రాజెక్టు డేంజర్ జోన్ లోకి వెళ్లిందని,కనీసం గ్రీసు పెట్టడానికి నిధులు మంజూరు చేయలేదని పేర్కొన్నారు.ఈ ప్రాంత రైతులు గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన వల్ల తీవ్రంగా నష్టపోయారన్నారు.మాజీ మంత్రి కేటీఆర్ కు కడెం ప్రాజెక్ట్ ఎక్కడ ఉందో తెలియక పోవడం విడ్డురమని పేర్కొన్నారు. కడెం ప్రాజెక్ట్ నీటి ద్వారా కొన్ని వేల ఎకరాలకు సాగు నీరు అందబోతుందని, రైతులు దిగులు చెందకుండా రెండు పంటలను సాగు చేయొచ్చని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని అన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని,ఇటీవలే రైతుల ఖాతాల్లో 1లక్షలోపు గల రుణాన్ని మాఫీ చేశామని తెలిపారు.విడతల వారీగా రుణమాఫీ చేస్తామన్నారు.రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు భవాని, దస్తురాబాద్ ,కడెం మాజీ ఎంపీపీ లు సింగరి కిషన్ , అలెగ్జాండర్, మంచిర్యాల నియోజకవర్గ నాయకులు గడ్డం త్రిమూర్తి, దాసరి ప్రేమ్దీప్ , నాయకులు రమేష్ రావు, రాజశేఖర్, సయ్యద్, ఇసాక్ ,లక్ష్మన్, వాజిద్ ఖాన్ , బబ్లు గొల్ల వెంకటేష్, రఫిక్ ,రమేష్, బొద్దు గంగన్న , ఆకుల లచ్చన్న, కట్ట సాగర్, షబ్బీర్ పాషా , శ్రీనివాస్ ఖానాపూర్ కడెం మండలం నాయకులు తదితరుల పాల్గొన్నారు.



## ఇచ్చోడ మండల తాపస్ నూతన కార్యవర్గం ఎన్నిక




**ఇచ్చోడ ,జులై 21 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఇచ్చోడ మండలంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జిల్లా అధ్యక్షుడు సునీల్ చౌహాన్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షునిగా బింగి రాజన్న, ప్రధాన కార్యదర్శిగా గడ్డేవారు శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శిగా అఖిల్ సహా అధ్యక్షుడు గా మహాదు, ఉపాధ్యక్షులుగా రాథోడ్ రమేష్ తదుపరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారి చేత ప్రతిజ్ఞ చేయించారు.

### చింతల మాదర జలపాతానికి సందర్శకుల అనుమతి

**తిర్యాణి,జులై 21 సూర్య మేజర్ న్యూస్**



తిర్యాణి మండలంలో గల చింతల మాదర జలపాతాన్ని చూడడానికి నేటి నుండి సందర్శకులకు అనుమతిస్తున్నామని గిన్నె దారి ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ ఏకో టూరిజం కమిటీ అధ్యక్షులు గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతలమాదార జలపాతం సందర్శన కోసం వచ్చే ప్రజలు, మద్యం సేవించి రాకూడదని పేర్కొన్నారు. జలపాతం పరిసర ప్రాంతాల్లో మద్యం సేవించడం నిషేధించబడిందని తెలిపారు. జలపాతంలో ప్రవేశించడానికి అనుమతి లేదని పేర్కొన్నారు, రక్షణా నిమిత్తం ఏర్పరచిన కంచెను దాటి ఎవరు కూడా లోనికి వెళ్ళకూడదని, హెచ్చరించారు ఈత వచ్చిన రాకున్నా లోనికి ప్రవేశం లేదని పేర్కొన్నారు. జలపాతం పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ సహిత వ్యర్థాలను, ఉపయోగించి పడేయరాదని తెలిపారు. సందర్శకులు అడవి శాఖ, మరియు ఎకో టూరిజం కమిటీకి సహకరించాలని పేర్కొన్నారు.ఏలాంటి అవచనియ సంఘటనలు జరగకుండా సందర్శకులు తగు జాగ్రత్త చర్యలు పాటించాలని. ప్రకృతిని ఆస్వాదించి తమ గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవాలని వారు కోరారు.

### జేత్వాన్ బుద్ధ విహార్ నూతన ధమ్మచక్ర ప్రబోధన్ (ప్రవచన) భవనాన్ని ప్రారంభిస్తున్న బిఎస్ఐ నాయకులు

**వాంకిడి, జులై 21,సూర్య మేజర్ న్యూస్,**

వాంకిడి మండల కేంద్రంలోని జెత్వాన్ బుద్ధ విహార్లో నూతనంగా నిర్మించిన ధమ్మ చక్ర ప్రభోదన్(ప్రవచన) భవనాన్ని భారతీయ బౌద్ధ మహా సభ నాయకులు జయరాం ఉప్రే, బుద్ధిష్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు అశోక్ ముహార్కర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రం బాబాయి మహిళా మండల్ సంఘం సభ్యులు కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ మహర్కర్ మాట్లాడుతూ ఆషాడ మాసం నుంచి అశ్వినీ మాసం వరకు 90 రోజుల పాటు నిర్వహించే 32 వ వర్షవాస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. బుద్ధుడు చూపిన మార్గం, ఆయన బోధనాలను బోధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం సునీల్, రోషన్ ఉప్రే, విజయ్ ఉప్రె, శ్యాంరావు, పాండు, విలాస్ కోబ్రాగడే, ప్రశాంత్ దీక్షిత్, ప్రతాప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## తాళ్ల రాంపూర్ బ్రాంచ్ మేనేజర్ గా హరీష్ రెడ్డి



**లక్ష్మణ చాంద, జులై 21సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రానికి చెందిన గడ్డం హరీష్ రెడ్డి ఇటీవల తాళ్ల రాంపూర్ బ్రాంచ్ మేనేజర్ గా పదోన్నతి పొందడంతో 2005-06 సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితులు ఆదివారం రోజున స్థానిక రాధాకృష్ణ ఫంక్షన్ హాల్లో కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రమణ, చామనపల్లి తాజా మాజీ సర్పంచ్ గంగాధర్, జడ్డి మహేష్, సయ్యద్ అజారుద్దీన్, అరుణ్, బొజ్జ రవి, బొమ్మెన రాజేందర్, శ్రీనివాస్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

### పదోన్నతులు సాధించిన మైనారిటీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు




**భైంసా,జులై 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్న కొందరు ఉపాధ్యాయులు పదోన్నతులు సాధించారు. పిజిటి తెలుగు ఉపాధ్యాయుడు జాదవ్ ప్రకాష్, పిజిటి జీవశాస్త్ర ఉపాధ్యాయుడు గంధం సాయినాథ్ జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి సాధించారు.అలాగే టీజీటీ ఆంగ్ల ఉపాధ్యాయురాలు పల్సి పద్మ,టీజీటీ ఉర్దూ ఉపాధ్యాయులు అబ్దుల్ అహ్మద్ పిజిటి ఉపాధ్యాయులుగా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పాఠశాల ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జబ్బర్ అభినందించారు.

### విద్యుత్ ప్రమాదాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**శ్రీరాంపూర్, జులై 21, సూర్య మేజర్ న్యూస్:**

వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, తడి చేతులతో కరెంటు స్తంభాలను, మోటార్లని ముట్టుకోవద్దని, ఈ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నస్పూర్ విద్యుత్ శాఖ అధికారి ఏఈ రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. కరెంటు లైన్ కింద సెల్ఫోన్ మాట్లాడుట చేయ కూడదని, ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైరు అతుకులు లేకుండా చూసుకోవాలని, కాలనీ ల లో, పార్కుల్లో స్టేడియం లో విద్యుత్ లైన్లు తగులుతున్న చెట్లను పట్టుకోవద్దని, అన్నారు. చిన్నపిల్లలను కరెంటు వస్తువులకు దూరంగా ఉండాలని, ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదని, గాలి దుమారం వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోవద్దని అన్నారు. విద్యుత్ కి సంబంధించిన ఏం సమస్యలు వచ్చినా వెంటనే లైన్మెన్, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలతోటి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

సూర్య

సోమవారం 22 జులై 2024

### అనుమతులు లేని పెంపుడు జంతువుల

## యజమానులపై చర్యలు తప్పవు

### - క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్: ఎన్ మురళీకృష్ణ

**రామకృష్ణాపూర్, జులై 21, సూర్య మేజర్ న్యూస్.**



రామకృష్ణాపూర్ పట్టణ పెంపుడు కుక్కల యజమానులు మీ యొక్క పెంపుడు కుక్కలకు టీకాలు,యాంటీ రెబిస్ ఇంజక్షలను చేపిచ్చినట్టుగా పశు వైద్యులు దృవీకరించి హెల్త్ సర్టిఫికెట్ తో క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయములో ధరఖాస్తు చేసుకొని రిజిష్టర్/ లైసెన్స్ పొందవలయును లేని యెడల తగు చర్యలు తీసుకోబడునని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్ మురళికృష్ణ పత్రిక ప్రకటన ద్వారా పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశువుల యజమానులు మీ యొక్క పశువులను (ఆవు, గేద) పట్టణములో యేదేచ్ఛగా వదిలి వేయుట వలన పశువులు విచ్చలవిడిగా పురవిధులలో మైన్ రోడ్లలో సంచరించడం వలన పాదాచారులకు,వాహనదారులకు ప్రమాదము జరిగి గాయాలపాలు అవడం జరుగుతుందని ప్రజల నుండి పలు విజ్ఞాపనలు వచ్చుచున్నవి. కావున పశువుల యజమానులు మీ యొక్క పశు వులను ఈ పత్రికా ప్రకటన వెలువడిన నుండి 48 గం. ల లోపు మీ మీ పశువులను మీ ఇంటి ఆవరణలో ఉంచుకోవలసినదిగా తెలియజేయనైనది.లేనిచో పశువుల గోశాలలకు తరలించబడును, అంతేకాకుండా మీ యొక్క పశువులను రోడ్ల మీద కట్టి వేయకూడదని తెలియపరచనైనది. తదుపరి మున్సిపాలిటీ నుండి తీసుకొను చర్యలకు మీరే పూర్తి బాధ్యులు అగుణని తెలియపరచడమైనదని అన్నారు, పందుల పెంపకం యజమానులకు కూడా మీ యొక్క పందులు విచ్చల విడిగా వదిలి వేయడం వలన జన సంచారములో ఇండ్లలోనికి వచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పట్టణ ప్రజల నుండి విజ్ఞాపనలు వచ్చుచున్నవి, పందుల పెంపకం యజమానులు మీ యొక్క పందులను జనసంచారం/ ఇండ్లలోనికి విచ్చల విడిగా వదిలి వేయడం వలన, వర్షాకాలం అవడం వలన ప్రజలు అనారోగ్య/ వ్యాధుల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉన్నది మీ యొక్క పందులను పట్టణం నుండి దూరంగా ఉండే విధంగా చూసుకోవలసినదిగా తెలియజేయనైనది. ఈ పత్రికా ప్రకటన వెలువడిన నుండి 48 గం.ల లోపు మీకు సంబంధించిన పందులను మీ ఆధీనంలోకి తీసుకోగలరు, లేనియెడల పట్టణంలో జనసంచారంలో/ ఇండ్ల నందు పందుల సంచారం జరిగినచో పందులను పట్టుకొను ఏజెన్సీకి అప్పచెప్పబడును తదుపరి చర్యలకు మీరే పూర్తి భాద్యత అగునను తెలియపరచనైనది అని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

### బీసీ హాస్టల్ మంజూరుకు

## కృషి చేయాలని జడ్జికి వినతి

**నిర్మల్ జూలై 21, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో బీసీ హాస్టల్లో ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరుతూ తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయన్న సీనియర్ సివిల్ జడ్జి రాధికకు వినతి పత్రం అందజేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో 54% పైబడి ఉన్న బీసీలకు హాస్టల్ లేనందున విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని పేర్కొన్నారు. ఎస్సీ, బీసీ హాస్టల్లు పాఠశాల పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేయించేందుకు కృషి చేయాలని కోరారు.



### జిల్లా న్యాయమూర్తి చేతుల మీదుగా గండి రామన్న ఆలయానికి బంగారు వర్ణ తాపడం



**నిర్మల్ జూలై 21, సూర్య మేజర్ న్యూస్**

దైవం మానవ రూపంలో అవతరించునీలోకంలో అన్న మాటను బలంగా నమ్మిన లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి సోదరులకు ఆ బాబా అనుగ్రహం అడుగడుగునా లభిస్తోంది. తాము నమ్ముకున్న దైవానికీ ఆ సోదరులు గురుభక్తిని చాటుకుంటున్నారు. అన్నీ నీవేనంటూ.. సమర్పణ భావంతో బాబా చూపిన సమాజసేవలో నడుస్తున్నారు. ఈక్రమంలోనే నిర్మల్ గండిరామన్న దత్తసాయి ఆలయ ప్రాంగణ అభివృద్ధికి నిత్యం శ్రమిస్తూనే ఉన్నారు. తమ శక్తిమేరకు ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతూ వస్తున్నారు. రూ. 13.50లక్షల సొంత ఖర్చుతో దత్తాత్రేయ, సాయిబాబా నూతన మూర్తులను ఏర్పాటు చేశారు. ఇదేక్రమంలో ఇక్కడి ఆలయం అచ్చం షిరిడీ తరహాలో ఉండాలన్న తపనతో ఏకంగా రూ. 20లక్షలను వెచ్చించి ఇటీవల ఆలయంలో అద్భుతంగా.. ఆకట్టుకునేలా.. బంగారువర్ణ తాపడాన్నీ చేయించారు. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా న్యాయమూర్తి కర్ణకుమార్ చేతుల మీదుగా ఈ తాపడాన్ని లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డిలు ఆలయానికి తమవంతు కానుకగా అందించారు. సమాజ సేవలో ముందుకు సాగుతున్న వారిని న్యాయమూర్తి అభినందించారు. అనంతరం దత్త సాయి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో ఆలయ ఈవో రమేష్, డాక్టర్ ప్రవీణ్, నందు, లింగారెడ్డి, నారాయణరెడ్డి, పూదరి నరహరి తదితరులు పాల్గొన్నారు.

### ఇటిక్యాల లో ఘనంగా గురుపౌర్ణమి

**లక్షెటిపేట,సూర్య మేజర్ న్యూస్**



మున్సిపాలిటీ పరిధిలో గల ఇటిక్యాలలో గురుపూర్ణిమను పురస్కరించుకొని స్థానిక శ్రీ లక్ష్మీ ప్రసన్న ఆలయ ప్రాంగణంలోని శ్రీ శ్రీ శ్రీ నిత్యానంద గొల్లపల్లి రామలింగయ్య చార్యులు ధ్యాన మందిరంలో గురు రామలింగాచార్యుల పాలరాతి విగ్రహానికి పంచామృతాభిషేకం చేశారు . పూలు పండ్లతో స్వామివారికి అలంకరణ, పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం హారతి, భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. పెద్ద ఎత్తున భజన కార్యక్రమాలు నిర్వహించాడు. ఈ కార్యక్రమంలో గురు సమానులు శ్రీ గొల్లపల్లి శ్రీధర్ ఆచార్యుల రామానంద చార్య స్వామి వారికి భక్తులు ఘనంగా పాదపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తజనులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చెట్లు లేకపోతే మానవ మనుగడకే ముప్పు

**మందమర్రి టౌన్, జులై 21, సూర్య మేజర్ న్యూస్.**

కాలుష్యాన్ని నివారించి, పర్యావరణ పరిరక్షణలో ఎంతగానో దోహదపడే మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతని, చెట్లు లేకపోతే మానవ మనుగడకే ముప్పు వాటిల్లుతుందని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీముద్దీన్ తెలిపారు. ఆదివారం సొసైటీ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని ఒర్రెగడ్డలో ఏరియాలో ఇంటింటికి మొక్కలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా అజీమోద్దీన్ మాట్లాడుతూ సమస్త మానవాళికి ప్రాణవాయువు అందించగలిగేవి మొక్కలు మాత్రమే నని అన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించినట్లయితే పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి ఇళ్లల్లో



మొక్కలు నాటి, భవిష్యత్ తరాలకు చక్కటి పర్యావరణాన్ని, కలుషితం లేని ప్రాణవాయువును అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్, పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజు, సభ్యులు జావిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

**మందమర్రి టౌన్, జులై 21, సూర్య మేజర్ న్యూస్.**



గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో భక్తుల తాకిడితో, కోలాహలంతో పూజలు, కీర్తనలు, ఆధ్యాత్మిక శోభతో ఆదివారం మందమర్రి పట్టణంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాయిబాబా ఆలయంలో నిర్వహించిన వేడుకల్లో మందమర్రి ఏరియా జిఎం దంపతులు సవితా - మనోహర్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అదే విధంగా వేదవ జయంతి ఉత్సవాలైన గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అమ్మ గుడిలో సతీష్ భవాని ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు మహత్య విశ్లేషణ సత్సంగం, యజ్ఞం, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువులకు కృత్ఞత చెప్పుకునే పండగ నేపథ్యంలో శ్రీ వచ సేవా సంస్థ ఆధ్వర్యంలో పలువురు గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక గురువు సతీష్ భవాని ని శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మానవులకు సుఖమైన, ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించే యోగ, శాఖాహార ప్రాముఖ్యతను ప్రచారం చేయడంతో పాటు నిత్యం యోగా అభ్యాసంతో మంచి యోగా గురువుగా ప్రసిద్ధికెక్కి ఎన్నో కార్యక్రమాలలో ఉత్తమ యోగాభ్యాసిగా, యోగ మాస్టర్ గా పలు సంస్థల సత్కారాలు పొందిన కొంపల్లి రమేష్ ను, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, ఆధ్యాత్మిక ప్రసంగికులు, వ్యాస రచయిత, పలు కార్యక్రమాల వ్యాఖ్యాత నోముల చంద్రశేఖర్ ను సైతం శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు ఉప్పలంచి చంద్రకాంత్, దాసరి శ్రీకాంత్, మాచర్ల వెంకటస్వామి, సాగర్, కిషోర్, సంపత్, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## వాట మాట దేవుడెరుగు...

# లాభాలే ప్రకటించని సింగరేణి సంస్థ

**- సింగరేణియుల చూపు అసెంబ్లీ సమావేశాల వైపు**

**మందమర్రి టౌన్, జులై 21, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి గతంలో నష్టాల్లో ఉన్నప్పుడు కార్మికులు కష్టపడి పనిచేసి సంస్థను లాభాల్లోకి తీసుకురావడం జరిగింది. వారు పడ్డ కష్టానికి ప్రతిఫలంగా వారు ఎన్నుకున్న కార్మిక సంఘాలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి లాభాల్లో నుండి వాటాను పొందడం ఆనవాయితీగా వస్తున్నది, కానీ గత కొన్ని సంవత్సరాల పరిణామాలను చూస్తే గెలిచిన కార్మిక సంఘాలను కాదని ప్రభుత్వమే వాటా ప్రకటించడం ఆనవాయితీగా వస్తుంది. గత ఆర్థిక సంవత్సరం ముగిసి నేటికీ 3 నెలలు గడిచి 4వ నెల గడవడానికి వచ్చిన నేటికీ ప్రకటించకపోవడంతో కార్మికుల్లో ప్రభుత్వం మారిన, పోరాటాల యూనియన్ గుర్తింపు సంఘంగా గెలిచినా లాభాల ప్రకటన ఆలస్యం కావడంతో కార్మికులు నిరాశతో ఎదురు చూస్తున్నారు. సంస్థ సాధించిన లాభాల్లో సింగరేణి లాభమెంత కార్మికులకు ఇచ్చేదెంతా ఎప్పుడు ప్రకటిస్తారని యాజమాన్యం నుండి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో కార్మికులు అసంతృప్తితో ఉన్నారు. సింగరేణి కార్మికులు ప్రతి సంవత్సరం ఉత్పత్తిని పెంచుకుంటూ గరిష్టంగా ఈ సంవత్సరం 70 మిలియన్లకు పైగా ఉత్పత్తి సాధించి రికార్డును సొంతం చేసుకుంది, అలాగే విద్యుత్ అమ్మకాల ద్వారా భారీగానే లాభాలు వచ్చినట్లు తెలుస్తోంది, ఈ నేపథ్యంలో లాభాలు సైతం భారీగానే వచ్చినట్లు అర్థమవుతుంది.

**ముందుగానే పోటాపోటీ వినతి పత్రాలు**

యాజమాన్యం లాభాలు ప్రకటించాక వాటా కోసం గతంలో గుర్తింపు సంఘం ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి వాటాను ప్రకటింప చేసేవారు. కానీ అందుకు భిన్నంగా లాభాలు ప్రకటించక ముందే కొన్ని సంఘాలు వాటా కొరకు పోటాపోటీగా వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. గతంలో 35% డిమాండ్ చేసిన ఏఐటియుసి గుర్తింపు సంఘంగా ఐఎన్టియుసి ప్రాతినిధ్య సంఘంగా గుర్తింపు పత్రం రాకపోయినా కొనసాగుతున్నప్పటికీ వారు మద్దతు ఇచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున, కార్మికుల పక్షాన పోరాడుతూనే ఉంటామని పలికిన ప్రగల్భాలు మాటలకే పరిమితం కాకుండా, ఈ సంవత్సరం 35% వాటా ఇప్పిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

**సింగరేణి సమస్యలపై అసెంబ్లీ వైపు కార్మికుల చూపు**

రాజకీయ జోక్యం సింగరేణిలో మొదలయ్యాక ప్రతి పనికి కార్మిక సంఘాల కన్నా స్థానిక ప్రజాప్రతినిధుల జోక్యంతోనే కొన్ని పనులు జరుగుతున్నాయి. అదే క్రమంలో తాము గెల్పించుకున్న కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మారు పేర్లు, అలవెన్స్ లపై ఐటి మాఫీ తో పాటు కార్మికుల చిరకాల కోరిక అయిన సొంతింటి కలపైన తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక జరుగుతున్న సమావేశాల్లో చర్చించి తమకు మేలు చేస్తారేమోనని పలువురు కార్మికులు ఎదురుచూస్తున్నారు. గతంలో మాదిరి ఈసారి లాభాలను సైతం అసెంబ్లీలో ప్రకటించే అవకాశం కూడా లేకపోలేదు. ప్రతిపక్షంలో ఉండగా ఏఐటీయూసీ, ఐఎన్టియుసి లు 35% వాటా ఇవ్వాలని డిమాండ్ చేయగా నేడు వారే గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా ఉండడం రాష్ట్రంలో ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుబంధంగా ఐఎన్టియుసి కొనసాగడం ఆ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన సిపిఐ కి అనుబంధంగా ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలవడం చూస్తే ఈసారి 35% వాట తప్పకుండా వస్తుందని పలువురు కార్మికులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

**సింగరేణి భవిష్యత్తుపై చర్చించి 35శాతం వాటాను ప్రకటించాలి**
**- అల్లి రాజేందర్ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి**
**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ**




సింగరేణి బకాయిలు, నిధులు సింగరేణి భవిష్యత్తుపై అసెంబ్లీలో చర్చ జరపాలని, గుర్తింపు పత్రం అధికారికంగా తీసుకుని ప్రతిపక్ష సంఘాలుగా ఉన్నప్పుడు డిమాండ్ చేసిన మేరకు 35 శాతం వాటా కొరకు ప్రభుత్వంతో గుర్తింపు సంఘం హోదాలో మాట్లాడి కార్మికులకు ఇప్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాము.

**కలర్ కలర్ చట్టాలతో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రాతినిధ్య సంఘాలు**
**-దొంకెన రమేష్ గౌడ్**
**బిఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్**



కార్మికులకు స్వేచ్ఛ లేకుండా, ఉన్న హక్కులను కాలరాస్తూ, కలర్ కలర్ చట్టాలను తీసుకువచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రాతినిధ్య సంఘాలు, ప్రతి పక్షంలో ఒకలాగ, అధికార పక్షంలో ఒక లాగ కాకుండా కార్మికుల పట్ల చిత్త శుద్ధితో వారి సంక్షేమానికి కృషి చేయాలనీ హితవు పలికారు. ఆర్థిక సంవత్సరం ముగిసి మూడు నెలలు కావస్తున్నా ఇంత వరకు సంస్థ లాభాలను అధికారికంగా వెల్లడించలేదని, సంస్థ లాభాలను ప్రకటించి, కార్మికులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ సమయంలో చెల్లిస్తే పాఠశాలలో, కాలేజీలలో చదువుతున్న పిల్లల పుస్తకాలకు, ఫీజులకు చెదోడు వాదోడుగా ఉంటుందని అన్నారు. గతంలో గెలిచిన ట్రేడ్ యూనియన్ టిబిజికేస్ ఉన్నప్పుడు కార్మికులకు 35% లాభాల వాటా కోరకు డిమాండ్ చేసిన ఏఐటీయూసీ, ఐఎన్టియూసి సంఘాల నాయకులు ఇప్పుడు మీ వైఖరి ఏంటో తెలుపాలని కార్మికుల పక్షాన, బిఎంఎస్ యూనియన్ తరపున డిమాండ్ చేస్తున్నాను.

---

**భారీ వర్షాల నేపద్యంలో**

## విపత్తు నివారణకు రాపిడ్ యాక్షన్ టీం




**మందమర్రి టౌన్, జులై 21, సూర్య మేజర్ న్యూస్.**

రాబోవు భారీ వర్షాల నేపద్యంలో సహజ సంఘటనలు సంభవించే అవకాశం ఉండటంతో విపత్తు నివారణకై ముందస్తు చర్యల్లో భాగంగా మండల ప్రజల సౌకర్యార్థం పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు రాపిడ్ యాక్షన్ టీం ను ఏర్పాటు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణకు పర్యవేక్షణ అధికారిగా మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ వి



శ్యాంసుందర్, హెల్త్ అసిస్టెంట్ ఎంఎస్ సమీర్, ఇంజనీర్ విభాగం నుండి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ అచ్యుత్, టౌన్ ప్లానింగ్ విభాగం సంబంధించి బి రాజ్ కుమార్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా నియమించడం జరిగిందని తెలిపారు. వీరికి సపోర్టుగా టీం సభ్యులు, ఇతర కార్మికులను సైతం కేటాయించినట్లు తెలిపారు. ఈ బృందాలకు అవసరమైన సాధనాలైన సున్నం, బ్లీచింగ్ పౌడర్ మొదలైన వాటితో 24 గంటలు అందుబాటులో ఉంటూ, వర్షా భావంతో అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు, శిథిలావస్థలో ఉన్న గృహాలు, కూలడానికి సిద్ధంగా ఉన్న పాత గోడలు మొదలగు వాటిని, నిర్వాసిత ప్రజలను గుర్తించి, సహాయ చర్యల్లో స్పందిస్తాయని తెలిపారు. అదే విధంగా సహాయం కోరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, టోల్ ఫ్రీ నెంబర్ 18004253611, ల్యాండ్ లైన్ నెంబర్ 08736-293611 లను అత్యవసర సందర్భాల్లో ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## సీసీ కెమెరాలను అమర్చుకోవాలి: సీఐ

**నిర్మల్ జూలై 21, సూర్య మేజర్ న్యూస్**

నేరాల నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తాయని నిర్మల్ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. వ్యాపార సముదాయాల్లో, కాలనీలు, అపార్ట్మెంట్లలో సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ప్రజలకు సూచించారు. ఇటీవల పట్టణంలోని మహాదేవపురం కాలనీలో జరిగిన దొంగతనంలో సీసీ కెమెరాల ఆధారంగా (దొంగతనానికి పాల్పడ్డ భర్తను) దొంగ శివను పట్టుకోవడం జరిగిందని తెలిపారు.



---

**రాష్ట్ర నాయకులను కలిసిన**

## జిల్లా పి ఆర్ టి యు నేతలు

**నిర్మల్ జూలై 21, సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, పీఈటీల అప్గ్రేడ్లను ఆటంకం లేకుండా సకాలంలో పూర్తి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఆదివారం మహబూబ్నగర్ కృతజ్ఞత సభను నిర్వహించారు. ఈ సభకు నిర్మల్ జిల్లా అధ్యక్షులు సాయన్న, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ పాల్గొని జిల్లాలో ఈనెల 24న జిల్లా కార్యాలయ సంఘ భవన ప్రారంభోత్సవానికి రావాలని రాష్ట్ర నాయకులకు ఆహ్వాన పత్రికను అందజేశారు.



## సాయిబాబా ఆలయంలో జూ. సివిల్ జడ్జి పూజలు

**నిర్మల్ జూలై 21, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని గండి రామన్న దత్త సాయి ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం జూనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఆయన్ను సాయి దీక్ష సేవాసమితి అధ్యక్షుడే లక్కడి జగన్ మోహన్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. వేద పండితులు ఆయనకు తీర్థప్రసాదాలను అందజేశారు.